# శ్రీ రుక్మిణీ కళ్యాణము

## ద్విపద కావ్యము



రచన: మద్దాలి శ్రీనివాస్

అంకితము

---------------------------------------------------------------------------

శ్రీ దక్షిణ కాళికి నీ పాదాబ్జ రేణువు

సమర్పించుకుంటున్న చిరు కానుక.

మద్దాలి శ్రీనివాస్.

# శ్రీ రుక్మిణీకళ్యాణము

----------------------------------------

శ్రీ గౌరి సుతునకుఁ జేసెదఁ దొలుత

నా గణములఁ గూర్పఁ నానా విధముల

శక్తిని దయజేయ శక్యుండతడని

యుక్తిని గలిగించు నొజ్జయతడని

నమ్మిక తో గొల్తు నంబను దలతు

నమ్మల గన్నట్టి యమ్మను దలతు

ముప్వురయ్యలఁ గొల్తు మురిపెము దీర

సవ్వడించగ కావ్య శబ్దము లెలమి

గూర్చెద రుక్మిణీ కొమరిత పెండ్లి

గూర్చి ద్విపదలోన గూరిమి పద్య
కావ్యము నొక్కటి కలిగింప మేలు
శ్రావ్యము గానముఁ సాగగ నిపుడు
దీవించి తప్పుల దిద్దుచు నన్ను
నో విజ్ఞులార మీ రోపిక తోడ
నాదు కావ్యమలర నయమున మిమ్ము
సాదర మొప్పగ సన్నుతింతునయ

కథా ప్రారంభము:రుక్మిణీ జననము, బాల్యము

-------------------------------------------------
-------

కుండిన పురమును గొప్ప ఱేడొకడు

నుండె భీష్మకునకునొక్క పుత్రికయు

రుక్మిణి యను బేర రుచిర కాంతిమతి

రుక్ముడాదిని యేవురు సుతులఁ గనెను

బాలిక బుట్టిన పట్టున బుట్టె

వేలుగ సిరులట వెన్నుని భామ

యంశము నందు నా యమ్మ బుట్టెనన

సంశయమే లేదు చక్కని బాల

యిందువదన తాను యెందున్న గాని

చిందేను సౌభాగ్య సిరులనియందు

రందునే మాత్రము నబ్బురము గల

దందరి మన్నన లందుచు నుండు

సుందరి చిన్నారి సుకుమారి తాను

కుంద రదన చూడ కుందన బొమ్మ

తోటి బాలికలకు తోడుగ నాట

పాట లందు మెలగుఁ బక్షితతులకు

కూజితములు నేర్పు కుంచె చేపట్టి

రాజీవ నేత్రి చిత్ర రచన చేసి

విబుధులఁ మెప్పించు వినయ శీలమున

సొబగున చంద్రాస్య సొగసే సొగసన

వెలుగుచుండెను కన్య భీష్మకు నింట

కలికి తళుకు చూడ కనకమునోడు

దిన దినమున కొక తీరున సొగసు

తనువున బూసిన తడవున తాను

వనకన్య వోలిక వనముల నాడు

వనమయూరములకు వాసిగ నటన

ములు నేర్పు రమణితా ముగ్ధగ నెదిగె

తొలి యౌవనము మేలు తొడిమెలు దొడగె

----------------------------------------------

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Sri+Rukmini+Kalyanam+Dwipada+Kavyamu**

* * *